

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# నిజామాబాద్

# కామారెడ్డి



బుధవారం 1 అక్టోబర్ 2025 7 పేజీలు


# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

## - రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్థానిక. సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున





రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ తదితర ప్రదేశాలలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. 9 న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ - 1 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరు గుతుందని, అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ - 2 ఎన్నికలకు సంబంధించి (మిగతా 2లో)

## కలెక్టర్ కార్యాలయంలో

# ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

## - పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కలెక్టరేట్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై గత తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ శాఖల అధికారులకు, సిబ్బందికి మేమంటోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటదమైన



బతుకమ్మ పండుగను అన్ని శాఖల సిబ్బంది ఆనందంగా జరుపుకుని ఐడిఓసికి ప్రత్యేక వన్నెను తీసుకొచ్చారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



## అక్టోబర్ 5 నుండి అందుబాటులో

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్, జిల్లా ప్రతినిధి**

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మినీ కాన్ఫరెన్సు హాల్‌లో మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం (మిగతా 2లో)





## చండీయాగ హెూమం కార్యక్రమంలో పాల్గొన్న

# జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూర్**

పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు ఏర్పాటు చేసినటువంటి దుర్గా పరమేశ్వరి మాత మందిరంలో నవరాత్రి ఉత్సవాలలో భాగముగా ఏర్పాటు చేసినటువంటి నేడు “ మహా చండీయాగం “ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇటీ కార్యక్రమం యందు నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి, అదనపు డీసీపీ(ఏఆర్) రామచంద్రరావు , అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్ ) అంకిత్ , అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వీయ, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహన్తో , డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీమతి రాజశ్రీ , ట్రేని కలెక్టర్ నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ , ట్రాఫిక్ ACPలు , సీఐలు ఎస్సైలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఫేజ్-I ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 4న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఫేజ్-II ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని వివరించారు. నవంబర్ 8న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మొదటి, రెండవ విడతలలోనూ ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం పోలింగ్ రోజునే మధ్యాహ్నం 2.00 గంటల నుండి కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

### స్థానిక' ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన దృష్ట్యా, ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కన్వరెన్స్ హాల్ లో మంగళవారం ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది అందరూ క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున పక్కాగా కోడ్ అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5 నుండి అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముందస్తుగా పంట వేసిన ప్రాంతాలలో దిగుబడులు వస్తున్న దృష్ట్యా అక్టోబర్ 5వ తేదీ నుండి జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటు లోకి తెచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో పంట దిగుబడులు చేతికి అందే సమయానికి రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండే రీతిలో ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని అన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని, టార్పాలిన్లు, హమాలీలు, తూకం యంత్రాలు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటదివెంట జరిగేలా ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జె.గోవిందు, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా తుమ్మ బాల్ కిషన్ నియామకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా తుమ్మ బాలకిషన్ నియమిస్తూ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన తుమ్మ బాల్ కిషన్ భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కామారెడ్డి మండల అధ్యక్షుడిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు భారతీయ జనతా పార్టీకి అభినందనలు తెలియజేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని బాల్ కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ఉంచినందుకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాలు భాగంగా దుర్గాదేవి.కి ప్రత్యేక పూజలు నిర్వహించిన

- తొగుట పీఠాధిపతి మాధవనంద సరస్వతి
- ప్రత్యేక పూజలు పాల్గొన్న సొసైటి వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**



భగవంతుని వేడుకోవడం ప్రజలకు శ్రేయస్కరమని సంవత్సరానికి ఒకసారి నవరాత్రి ఉత్సవాలలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేస్తూ ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటున్నారని తొగుట పీఠాధిపతి మాధవనంద సరస్వతి అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని నయాబాద్ లో కాలనీవాసులు పెట్టుకున్న దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు తొగిట పీఠాధిపతి మాధవ నంద సరస్వతి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ఆ కాలనీవాసులకు, ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కాలనీవాసులు గోపాలరావు అడ్వకేట్, నాగం సాయిబాబా అడ్వకేట్, తులసీదాస్, యోగా గురువు నాగరాజ్ గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ఐకెపి ఎపిఎం ప్రసన్నారాణి

**సూర్య నిజాంసాగర్**



నేడు ఐకెపి గ్రామ సంఘాల ఆధ్వర్య లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభిస్తున్నట్లు మండల ఇంది రా క్రాంతి పథకం ఏపీఎం ప్రసన్న రాణి మంగళవారం తెలిపారు నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణ పల్లి, మర్పల్లి, బంజపల్లి, సుల్తాన్ నగర్, వడ్డేపల్లి, మల్లూర్ తండా, మాగి గ్రామాల్లో, మహమ్మద్ నగర్ మండలంలోని హసనపల్లి, నర్వ, కోమల ంచ, గాలిపూర్, గిర్నీ తండా లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు A గ్రేడ్ ధాన్యానికి 2,389, రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు 2,369 రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతు లందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ధాన్యం సేకరణ సజావుగా జరిగేందుకు గ్రామ మహిళా సంఘ సభ్యులకు రైతులు సహకరించాలన్నారు.

## కానిస్టేబుల్ సస్పెన్షన్

**సూర్య మోపాల్**




మోపాల్ పోలీస్ స్టేషన్ లో ఓ కానిస్టేబుల్ సౌస్పెన్షన్ కు గురయ్యారు. గంగ ప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. స్టేషన్లో గోప్యంగా ఉంచాలిసిన సమాచారాన్ని బయటకు చెప్పుతుండంతో ఆయన పై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిసింది.

## చిన్నారిని ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి

- మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని అన్నసాగర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్త నజీర్ కుమారుడి ఆనందో త్సాహాలతో నామకరణ మహోత్స వానికి (తొట్టెల ) తొట్టెల వేడుకలో అట్టహాసంగా వాతావరణం లో. చిన్నారుని తొట్టెల వేడుక ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్ర మానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ప్రత్యేక అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పసివాడి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, మిత్రుల సందడి మధ్య తొట్టెల వేడుక పల్లెటూరి సాంప్రదాయన్ని ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిసింది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై చిన్నారికి ఆశీ ర్వాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసి సామెల్, సొసైటి డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొని వేడుకకు మరింత ఆకర్షణ చేకూర్చారు.

## దుర్గ మాత మండపం వద్ద చండీయాగం

**సూర్య- బిక్కనూర్**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని జంగంపల్లి గ్రామంలో దుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం చండీ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్చకులచే చండి యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా సేవా సమితి ప్రతినిధి అత్తిలి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గా సేవా సమితి సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గామాత బోనాల ఉత్సవం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలం బసవన్నపల్లి గ్రామంలో మంగళవారం దుర్గామాత బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బసవేశ్వర దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవానికి గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారి మండపం వద్ద సమర్పించారు. సంప్రదాయ వాద్యాల నడుమ, జానపద గీతాలతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు ముత్తి సంతోష్ మాట్లాడుతూ, అమ్మవారికి సమర్పించిన బోనాల



ద్వారా గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆరోగ్యం, పాడిపంటలు బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఆయనతో పాటు సేవాసమితి సెక్రటరీ ఈగ సభాకర్ రెడ్డి, క్యాషియర్ గడ్డం సంతోష్ రెడ్డి, సమితి సభ్యులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు భోజనం వడ్డించనున్నారు. బోనాల ఉత్సవంలో మహిళలు, యువత, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. పల్లె సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ఏకతా, భక్తి భావాలను మరింతగా పెంచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. బసవన్నపల్లి గ్రామంలో జరిగిన ఈ బోనాల ఉత్సవం భక్తుల ఉత్సాహం, గ్రామస్తుల ఆత్మీయతతో విశేష ఆకర్షణగా నిలిచింది

## బిజెపి జిల్లా కోశాధికారిగా రమేష్ రెడ్డి నియామకం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డిని జిల్లా బిజెపి కోశాధికారిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తనకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల గందరగోళం

**సూర్య పెద్ద కొడప్గల్**

పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ గందరగోళంతో కొన్ని చోట్ల అభ్యర్థులు కరువై ఎన్నికలు జరగని పరిస్థితి ఏర్పడింది. పెద్ద కొడప్గల్ మండల%శీ% లోని చావని తండా మొత్తం ఓటర్లు బీసీ కులానికి చెందినవారు కానీ అక్కడ ఎస్ సి రిజర్వేషన్ వచ్చింది దీంతో అక్కడ ఎన్నికలు జరిగే పరిస్తితి లేదు. అలాగే నాలుగు వార్డులు కూడా ఎస్ సి కి రిజర్వ్ అయ్యాయి. దీంతో వార్డులో కూడా ఎన్నికలు జరగని పరిస్థితి. దీంతో ఆశావహుల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి. పోయినసారి ఎన్నికల్లో కాటెపల్లి తండా లో కూడా ఎన్నికలు జరగలేదు. అధికారులు వెంటనే స్పందించి రిజర్వేషన్ మార్చి ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే

**- జాజాల సురేందర్**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి మండపంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 9వ రోజు దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్,దర్శించుకున్నారు,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు చేసే పూజలు ఫలించి భక్తులు కోరిన కోరికలు నెరవేరాలని అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు దీపక్ రెడ్డి, వంశీకృష్ణ గౌడ్,ఫరీద్, లక్ష్మీకాంతం,దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యుల తో తన సొంత గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యే దంపతులను అదేవిధంగా ఎమ్మెల్యే సోదరుడు అజయ్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు స్వాములు తదితరులు ఉన్నారు.

## కొత్త పథకం తో బిఎస్ఎన్ఎల్ సేవలు ప్రారంభం

**సూర్య వేల్పూర్**



కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే బిఎస్ఎన్ఎల్ కనెక్టివిటీ సేవల కొత్త పథకంతో ముందుకు వచ్చాయి. అందులో భాగంగా బిఎస్ఎన్ఎల్ సమృద్ధి గ్రామ పంచాయతీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి సంబంధిత అధికారులను ఆయా గ్రామాల్లోకి పంపించి బిఎస్ఎన్ఎల్ కనెక్టివిటీ సేవలనువినియోగించుకోవాల్సిందిగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఇందులో భాగంగా వేల్పూర్ గ్రామపంచాయతీని సమృద్ధి గ్రామపంచాయతీగాఎంపిక చేసి మంగళవారం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ప్రత్యేక అధికారిగా నియమింపబడ్డ మృదుపాని వేల్పూర్ గ్రామపంచాయతీలో మాట్లాడుతూ సర్పంచ్ సభ్యుడిగా, సెక్రటరీ ,మహిళా సంఘాల నుండి, బిఎస్ఎన్ఎల్ నుండి ఒక అధికారిని ఇతర ప్రభుత్వ ఆఫీసుల నుండి ఒక్కొక్కరిని ఈ స్కీం లో సభ్యులుగా చేర్చి ప్రభుత్వ ఆఫీసుల్లో ఇంటర్నెట్ కనెక్ట్ సేవలను వినియోగించుకోవడం కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. అయితే బిఎస్ఎన్ఎల్ సేవల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగవని కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సేవలను ప్రవేశపెట్టిందని దీన్ని సద్వినియోగం చేసుకున్నట్లయితే ప్రైవేట్ వ్యక్తులకు కూడా ఇలాంటి సేవలు అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అధికారి రాకేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, కారోబార్ గణేష్, బిఎస్ఎన్ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన

**సూర్య,నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు సామూహికంగా మండపంలో ఆశీనులయ్యారు. బ్రహ్మణోత్తమల వేదం మంత్రాల మధ్య కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు పసుపు కుంకుమలను చల్లగా కాపాడాలని దేవిని వేడుకున్నారు.

## ఆలయ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ అభివృద్ధిలో ఆలయ ఉద్యోగుల పాత్ర మరువలేనిదని, ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ చెప్పారు. మంగళవారం ఆలయ ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన టీ.వీ సత్యనారాయణ పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి పద్మ శ్రీధర్, అర్చకులు రాజేశ్వర్ శర్మ, సిద్దేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న మెగా హెల్త్ క్యాంప్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ కొనసాగుతుందని ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి తెలిపారు .మంగళవారం డాక్టర్ మనోజ్, ఎముకల వ్యాధి నిపుణులు,డాక్టర్ రమ్య,కంటి వ్యాధి నిపుణులు, డాక్టర్ అంకుర్ శుక్ల మానసిక వ్యాధి నిపుణులు,55 మందికి వారికున్న వ్యాధి సమస్యలను తెలుసుకొని పరీక్షలు చేసి చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇట్టి అవకాశన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ సిహెచ్ఓ ఠాగూర్,సబ్ యూనిట్ అధికారి గోవిందరెడ్డి,సిహెచ్ఓ రమేష్,పర్యవేక్షులు ఫరీదా, యాదగిరి,డిఇఓ గీత,ల్యాబ్ టెక్నిషన్ సుభాష్, భాగ్య,రాజమణి,పాలవ్వ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ చేయాలని తీర్మానం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు రెండు లక్షలు రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి సింగిల్ విండో సొసైటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంగళవారం సింగిల్ విండో సొసైటీ మహాజనసభను గ్రామంలోని రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని, యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీర్మానం చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి,మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ సీఈఓ చల్లశంకర్ రైతులు పాల్గొన్నారు

## ఆరోగ్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి హేమిమా చెప్పారు. మంగళవారం మండలంలోని రామేశ్వర్ పల్లి, ఇసన్నపల్లి, కాచాపూర్ తదితర గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఎం.ఎల్.హెచ్.పీలు పూజ, అమిత, ప్రశాంత్, ఏఎన్ఎంలు శ్యామల,మాధవి,యశోద ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# చాలని వేతనం దూరంగా స్థానచలనం

**- ఎమ్మెల్యేకు గోడు వెళ్ళబోసుకున్న 104 సిబ్బంది**

**సూర్య వేల్పూర్**

గత 20 సంవత్సరాల క్రితం దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తుల కొరకు 104 అనే పథకాన్ని ప్రవేశపెట్టి దాని కొరకు ఔట్సోర్సింగ్ ద్వారా సిబ్బందిని వైఎస్ఆర్ ప్రభుత్వం నియమించింది. 104 వాహనంలో ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్ట్ అనే సిబ్బందితో ప్రారంభించారు. అనంతరం 2012లో ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడంతో వారికి అందాల్సిన వేతనం కూడా సమయానికి అందడం లేదని కుటుంబ పోషణ భారం అవుతుందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి తమ వినితి పత్రాన్ని అందించారు. ప్రశాంత్ రెడ్డికి తమగోడు వెళ్లబోస్తూ తమ సమస్యను పరిష్కారం చేయాలని వేడుకున్నారు. సమయానికి వేతనాలు అందుకున్న



ప్రజల కొరకు సర్దుకొని పనిచేస్తున్నామని అన్నారు .కొన్నాళ్ల కిందట 104 వాహనాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఆ ఉత్తర్వులలో 104 కు కేటాయించిన సిబ్బందిని ఆరోగ్యశాఖలోనే అవసరమైన చోట నియమించుకున్నారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుండి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు .దీంతో సిబ్బందికి గుది బండగా మారింది .సిబ్బందిని జిల్లాను దాటి వేరే జిల్లాలకు బదిలీ చేశారని బదిలీ చేసినప్పటికీ ఇప్పటివరకు కనీస వేతనాన్ని కూడా అందించడం లేదని తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ముందే చాలీచాలని జీతాలతో జీవితం నెట్టుకొస్తున్న మాకు 200 కిలోమీటర్ల బదిలీ చేస్తే కుటుంబ సభ్యులతో బతికేది ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వేతనాలైనా సమయానికి అందించాలని కోరుతూ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి ఎమ్మెల్యే నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మీ యొక్క సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు.

## అటవీ ప్రాంతంలో చిరుత కలకలం

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో చిరుత సంచారం కలకలం రేపింది. గుండ్యానాయక్ తాండకు చెందిన మేగవత్ రమేశ్ రెండు రోజుల కిందట సుమారు 50 ఆవులను మేతకు తీసుకెళ్లారు. చీకటి పడిన తర్వాత మందతో ఇంటికి తిరిగి వచ్చారు. అందులో ఓ లేగ దూడ కనిపించలేదు. తప్పిపోయిందని భావించిన రైతు మళ్లీ మందను తీసుకోని అటవీ ప్రాంతానికి వెళ్లారు. మరో మారు చిరుత జీవాలపై దాడికి ప్రయత్నించగా పెద్దగా కేకలు వేయడంతో అక్కడి నుంచి వెళ్ళిపోయింది. దింతో కనిపించకుండా పోయిన లేగ దూడ చిరుతకు బలై ఉంటుందని వెతకగా బండారాళ్ల మధ్య దూడ కళేబరంకనిపించింది. రైతు సమాచారం మేరకు సెక్షన్ అధికారి సాయికుమార్ సిబ్బందితో వెళ్లి ఘటనా స్థలాన్ని పరశీలించారు. పరిసరాల్లో దాని ఆనవాళ్ళను గుర్తించారు. చిరుత సంచారిస్తున్న నేపథ్యంలో గిరిజన తండా వాసులు అప్రమత్తంగా ఉండాలని చీకటి పడేవరకు అటవీ ప్రాంతంలో ఉండొద్దని సూచించారు. బీట్ అధికారి సురేష్ కుమార్, సిబ్బంది రవి, భీమా ఉన్నారు.

## నాలుగు నియంత్రికలు ధ్వంసం

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ న్యాల్ కల్ శివారు పొలాల్లోని నాలుగు నియంత్రికాలను దుండగులు ధ్వంసం చేసి అందులోని రాగి చోరీ చేశారు. రైతుల సమాచారం మేరకు విద్యుత్ శాఖ ఏఈ నాగేశ్వర రాణి, లైన్ మేన్ మనోహర్ ఘటనా స్థలాన్ని పరశీలించారు. 16 కేవీ రెండు, 25 కేవీ రెండు నియంత్రికలు ధ్వంసం కాగా వాటి విలువ సుమారు రూ. 3లక్షల వరకు ఉంటుందని ఏఈ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఎచ్ వో సుస్మిత చెప్పారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలో అన్న సార్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8 వ రోజు దుర్గా మాత అవతారం లో భక్తులకు దర్శనమిచ్చింది దుర్గామాతకు మాజీ సర్పంచ్ పెరుగు నాగరాజు



ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు అనంతరం అన్నాసాగర్ మాజీ సర్పంచ్ పెరుగు నాగరాజు ఆధ్వర్యంలోభక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అమ్మవారి దర్శనం కొరకు ప్రతి ఒక్కరు వచ్చి దర్శనం చేసుకుని అమ్మ ప్రసాదం తీసుకుని వెళ్లారని మాజీ సర్పంచ్ నాగరాజ్ తెలిపారు. అందరూ చల్లంగా ఉండాలి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నారు.

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన అభిలాష్, మౌనికలు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నామని హైదరాబాదులోని బాల్కంపేట ఆర్య సమాజంలో ఈనెల 28 న వివాహం చేసుకున్నామన్నారు.



వీరు స్థానిక వేల్పూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులను ఆశ్రయించారు.

## నిఖితను అభినందించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య ఇందూర్:**

ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో 386వ ర్యాంకు సాధించి డీఎస్పీ శిక్షణకు ఎంపికైన నిఖిత రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త ను మర్యాద



పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నిఖిత రెడ్డిని శాలువాతో సత్కారించి పుష్పగుచ్ఛం అందించి అభినందించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతు గుత్ప గ్రామానికి చెందిన నిఖిత సామాన్య రైతు కుటుంబంలో జన్మించి శ్రమను ఆయుధంగా మలుచుకొని కష్టపడి మొదట ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ఇంజనీర్ (AE) ఉద్యోగం సాధించి అంతటితో ఆగిపోకుండా సమాజానికి మరింత సేవా చేయాలనే సంకల్పంతో గ్రూప్ వన్ లో డీఎస్పీ ర్యాంకు సాధించడం ఇందూర్ జిల్లాకు గర్వకారణం అన్నారు. నిఖిత సాధించిన ఈ విజయంతో జిల్లా పేరు ప్రతిష్టలను నలుమూలలకు చాటరన్నారు. నేటి యువతరం నిఖితను ఆదర్శంగా తీసుకోని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు.నిఖిత భవిష్యత్ లో డీఎస్పీగా సమాజానికి ఉత్తమ సేవాలాందిస్తూ ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఇందూర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. నిఖిత రెడ్డి డీఎస్పీగా ఎంపికపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

### శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ అష్టకాల నరసింహ రామ శర్మ గారి జయంతోత్సవాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

శ్రీ సరస్వతీ మహా క్షేత్రం ఇలిచిపూర్ తేదీ 30 సెప్టెంబర్ 2025 మంగళవారం నాడు మన సరస్వతి ఆలయమునందు గురు పూజ్యులు బ్రహ్మశ్రీ అష్టకాల నరసింహ రామ శర్మ గారి జన్మదినవేడుకలు ఆలయ ధర్మకర్త



శ్రీ విట్టల్ పటేల్ గారి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ జనమంచి సీతారామ శర్మ ద్వివేది సిద్దిపేట గారి నిర్వహణలో గురువుగారికి విశేష పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో పూజారులు దత్తురావు పాండే మరియు నారాయణరెడ్డి సిద్ధ గౌడ్ మహేష్ రాములు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల్లో సిపిఐ (ఎం) పోటీ

**సూర్య- నవీపేట్**

స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పోటీ చేయనున్నట్లు మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ. గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేయనున్నట్లు తెలిపారు. జాతీయ పార్టీగా సిపిఎం కు అనేక త్యాగాలు, గుర్తింపు ఉన్నాయని గుర్తు చేశారు. ఎందరో నాయకులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల కోసం, పార్టీ కోసం త్యాగం చేశారని అన్నారు. బిజెపి పాలనలో అభివృద్ధి లేకపోగా ఆర్భాటలు మాత్రమే కనిపిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ సింగ్, వసంత్, మహబూబ్, సావిత్రి, షమీన తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన యువతిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్యనాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బెస్త సంగయ్య నవనీత కుమార్తె కావేరి వరంగల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో మంగళవారం



ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, విద్యార్థినీ కావేరికి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మధ్య తరగతి కుటుంబానికి చెందిన కావేరి అత్యుత్తమ వైద్య విద్య సీట్ను పట్టుదలతో చదివి సీటు సంపాదించడం గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. వైద్య విద్య లోనూ పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్గా రాణించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావలన్నారు. కోర్సు పూర్తిచేసిన అనంతరం డాక్టర్ గా నిరు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. బెస్త కావేరి నీ ఆదర్శంగా తీసుకొని గ్రామీణ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు దీపక్ రెడ్డి, వంశీకృష్ణ గౌడ్,ఫరీద్, బెస్త సంగయ్య, తదితరులున్నారు.

## దుర్గ భవాని అమ్మవారి ఉత్సవాలు ఘనంగా

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ పట్టణంలోని దుర్గ భవాని ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధ లతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాఉదయంనుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది.పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు సాంప్రదాయ



వేషధారణలో పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజ లు,అర్చనలు నిర్వహించారు.ధూప దీప నైవేద్యాలతో భక్తు లు భవానీ అమ్మవారి ని దర్శించుకొని,తమ కోరికలు తీర్చాల ని ప్రార్థనలు చేశారు.ఉత్సవాల్లో భాగం గా బాన్సువాడ మండలం కొయ్యగుట్ట కు చెందిన శ్రీ రాజ రాజేశ్వరి మోటార్స్ యాజమాన్యం గాజులరాజేశ్వర్,గాజుల అనూష దంపతులు భక్తి భావంతో ఆల యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.పెద్ద ఎత్తునభక్తు లకు ప్రసాద వితరణ చేపట్టి,అందరి ప్రశంసలుఅం దుకున్నారు. అమ్మవారి కృపతో అందరి ఇళ్లలో శాంతి,సంపదలు చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,సిబ్బంది, స్థానిక భక్తులు,మహిళా మండ ళ్లు ఉత్సవాల ఏర్పాట్లలో చురుకుగాపాల్గొన్నారు.దుర్గ భవాని అమ్మవారి ఆలయ ప్రాంగ ణం భక్తి మయంగా మారి, 'జై భవానీ', 'అమ్మవారి శరణం' నినాదాలతో మార్మోగింది.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

**సూర్య పెద్ద కొడప్గల్**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం



మహిళలు యువతులు బతుకమ్మలను గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. యువతులు కోలాటం ఆడుతూ పాడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

### మండలంలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు

**సూర్యనాగిరెడ్డి పేట్**

సంస్కృతి, తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిరూపమైన సద్దుల బతుకమ్మ సంబరాలు మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు



సాగిన బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా 9వ రోజు న సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాలను మండలంలోని గోలి లింగాల, మాల్ తుమ్మెద, చినూర్, వాడి, తాండూర్, గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మహిళలు తంగేడు, గునక, బంతి, గుమ్మడి రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆయా గ్రామాలలోని ప్రధాన కూడలీల వద్ద ఒక చోటకు బతుకమ్మలను చేర్చి మహిళలు, ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకొన్నారు. గ్రామ గ్రామాన మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ ఆట పాటలతో గ్రామాలు హోరెత్తిపోయాయి,ఆయా గ్రామాలలోని చెరువులలోనూ, కుంటలలోనూ,పోచారం కాలువలోను బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# నిబంధనలు పాటిస్తే ప్రయాణం సురక్షితం

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ట్రాఫిక్ నియమాలు పాటిస్తే సురక్షిత ప్రయాణం చేయవచ్చని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి పట్టణంలోని నిజాం సార్ చౌరస్తా కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలను మంగళవారం కామారెడ్డి సబ్ డివిజనల్ ఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా న్యూ బస్టాండ్ నుండి లింగంపేట్ ఎల్లారెడ్డి వైపు వాహనాల రాకపోకలను సాఫీగా సాగేలా ట్రాఫిక్ సిగ్నలను తనిఖీ చేశారు. ఇక పై వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు మన అందరి బాధ్యత అని సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ఎస్పీ సూచించారు. రాంగ్ రూటు వెళ్లకుండా అశ్రద్ధ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు అధిక వేగంతో డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు అన్నారు. సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ పర్యవేక్షణ సాగుతుందని ఆయన తెలిపారు ట్రాఫిక్ ఉల్లంఘనలో సిగ్నల్ జంపింగ్ సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ రాంగ్ రూట్ ప్రయాణం చేస్తే సెల్ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల అతివేగం రాష్ డ్రైవింగ్ లాంటివి చేస్తే చలాన్లు తప్పవని ఆయన అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే సురక్షిత ప్రయాణం చేయవచ్చని అలాగే పోలీసులకు సహకరించి సుఖ ప్రయాణం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై నరేష్ ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**సూర్య నిజాంసాగర్**



నీటిపారుదుల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. మంగళవారం నిజాంసాగర్ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ఆయనకు నీటిపారుదల శాఖ ఈఈ సోలోమాన్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ప్రాజెక్టును సందర్శించిన షబ్బీర్ అలీ నీటిపారుదల శాఖ అధికారులతో ప్రాజెక్టుకు సంబంధించిన నీటి విడుదల వివరాలను, ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్ ఫ్లో అవుట్ ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి విడుదలను కొనసాగించాలన్నారు.ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురియడ ంతో ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సరిపడా నీరు ప్రాజెక్టులో నిలువ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జుక్కల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ ఇమ్రోజ్, ఏఈఈ సాకేత్ లతోపాటు తదితరులు ఉన్నారు.

## అంతా కలిశారు దాతృత్వాన్ని చాటుకున్నారు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలో 1995 – 96 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. వీరంతా 30 సంవత్సరాల తర్వాత కలుసుకొని సమ్మేళనంతో పాటు దాతృత్వాన్ని చాటుకున్నారు. విరంతా కలిసి సేవా కార్యక్రమం చేయడానికి చేతులు కలిపారు. వేల్పూర్ మండల కేంద్రంలో ఒక నిరుపేద కుటుం బానికి ఇంట్లోకి కావలసిన నిత్యవసర సరుకులను కొంత నగదును ఆ కుటుంబా నికి అందజేశారు. అందరూ కలుసుకున్న దానికంటే ఒక కుటు ంబాన్ని ఆదుకోవడం సంతృప్తినిచ్చిందని అన్నారు. ఈ నిరుపేద కుటుంబం వారికి ధన్యవాదాలు తెలిపింది.

## నిమజ్జనానికి ఏర్పాటు చేయండి

**సూర్య- నవీపేట్**



దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి యంచ శివారు గోదావరి నది వంతెన పై ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వివిధ గ్రామాల నుంచి గోదావరి నది వంతెన వద్ద దుర్గమాత విగ్రహాల నిమజ్జనానికి తరలిస్తారు కాబట్టి దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరినారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున గజ ఈతగాళ్లతో పాటు విద్యుత్ దీపాలు, క్రేన్ లతో పాటు సకల సౌకర్యాలు కల్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్, ప్రధాన కార్యదర్శులు భూషణ్, రాజేందర్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డికి పలు పార్టీ ప్రజా ప్రతినిధుల పరామర్శ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, తెలంగాణ విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి , రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ , నిజామాబాద్ మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నాగేష్ రెడ్డి లు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించారు. అనంతరం లక్ష్మీ నర్సమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనం తరం అంత్యక్రియలో పాల్గొనడం జరిగింది. నిజామాబాద్ రూరల్ నియోజ కవర్గం వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషుల తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో ఎల్లారెడ్డికి చెందిన యువతి మృతి

**సూర్యఎల్లారెడ్డి**





ఆకస్మాత్తుగా రైలు కదలడంతో అక్కడికక్కడే మృతి చెందిన యువతి. స్థానిక, కుటుంబ, సభ్యులు తెలిపిన వివరాలు, ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన ముత్తి సారిక, సనత్ నగర్ రైల్వే స్టేషన్లో సోమవారం ఎంఎంటిఎస్ రైలు ప్రమాదవశాత్తు తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తాండూర్ నుంచి రైల్లో వచ్చి, సనత్ నగర్, ప్లాట్ ఫాం పై దిగి నడుస్తుండగా భుజాన ఉన్న లగేజ్ బ్యాగ్ కు ఎంఎంటీఎస్ రైలు సనత్ నగర్, ప్లాట్, ఫాం,పై, నడుస్తుండగా, సారిక భుజానికి ఉన్న బ్యాగు కు రైలు, తగలడంతో, తల పగిలి కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## నేరాలపై కామారెడ్డి లేబర్ అడ్డ వద్ద అవగాహనా

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర IPS.గారి ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే మంగళవారం రోజున లేబర్ అడ్డవద్ద దొంగతనాలు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు షి టీమ్స్ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ No.1930*కామారెడ్డి షి టీమ్స్ సభ్యులు PCs.భూమయ్య అవగాహన కల్పించారు షి టీమ్స్ No. 8712686094 అత్యవసర సమయంలో *DAIL100* కాల్ చేయాలని మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు వారిపై జరిగే లైంగిక నేరాలపట్ల లిబరోసా టీమ్ అవగాహన కల్పించారులి యువతి యువకులు లిసేల్ ఫోన్స్ యూట్యూబ్.ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతోలి జాగ్రత్తగా ఉండాలని లిరోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్ మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టవద్దని పేర్కొన్నారు.

## దుర్గా దేవి వద్ద మహా యజ్ఞ హెూమం

**సూర్య రెంజల్**



దేవి శరన్న నవరాత్రులు ప్రారంభం నాటి నుండి దుర్గాదేవిని రూపాలు కొలుస్తూ దుర్గాదేవిగా అలంకరణ చేపట్టారు. మంగళవారం దుర్గాష్టమిని పురస్కరించుకొని దుర్గాదేవిగా అలంకరణ చేసి వేద పండితుల మంత్రోచ్ఛరాణల మధ్య మహా యజ్ఞ హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్ర ప్రతిష్టాపన చేపట్టి రోజు నుండి అమ్మవారిని వివిధ రూపాల్లో కొలిచారు. సోమవారం సరస్వతి అమ్మవారి అవతారంలో చేపట్టిన తర్వాత విద్యార్థులకు ముగ్గుల పోటీలు, క్విజ్ పోటీలను గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తుల సౌకర్యార్థం మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ రంజిత్, గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు, మాలా ధారణ స్వాములు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సదస్సును జయప్రదం చేయండి

**సూర్య- నవీపేట్**



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 7న నేత్రదానం, రక్తదానం, శరీర దానం పై అవగాహన సదస్సు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు నర్సింలు గౌడ్ మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. నిజామాబాద్ పట్టణంలో గల పెన్షనర్ అసోసియేషన్ హాల్లో అక్టోబర్ 7 ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సును సామాజిక సేవకులు ఆలోచనపరులు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మన బండి అవసరం ఉంటే ఫోన్ చేస్తాను రాజశేఖర్, నాగేష్, శ్రీను పాల్గొన్నారు.

## మండపం వద్ద అన్నదానం

**సూర్య- నవీపేట్**



మహంతం గ్రామంలో దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా భక్తులు దుర్గాదేవిని తొమ్మిది విభిన్న రూపాలలో పూజించారు. మంగళవారం తొమ్మిదవ రోజు దుర్గాదేవి మహిషాసురమర్దినీ దేవీ రూపంలో దర్శనమిస్తుంది. మహిషాసురుడుని సంహరించిన రోజుగా ఈ నవమిని జరుపుకుంటారు. మహిషాసురమర్దిని దేవుని పూజించడం వల్ల భయము తొలగిపోయి విజయం చేకూరుతుందని శరన్నవరాత్రులలో తొమ్మిదవ రోజు భక్తులు నమ్ముతారు. సిద్ధిధాత్రి అమ్మవారికి నువ్వుల ప్రసాదం, పాయసం, పరమాన్నంతో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ భ్రమరాంబ ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. దుర్గామాత మండప ముఖద్వారం భక్తులను, చూపరులను ఆకట్టుకుంటుంది.

## జిపిఓ మండల అధ్యక్షుడిగా దుబాషి మాణిక్యం ఏకగ్రీవం

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల గ్రామ పాలన అధికారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా దుబాషి మాణిక్యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతనంగా ఎన్నికైన జిపిఓల మండల కార్యదర్శి చోనుగంటి చంద్రం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన జిపిఓల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు.కోశాధికారిగా చెట్టు మాదిరి ధర్మపురి,తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిపిఓల మండల అధ్యక్షుడు దుబాషి మాణిక్యం మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిపిఓల సమస్యలు పరిష్కరించుకుంటు,హక్కులు సాధించుకునేందుకు ఈ సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు.అంతే కాకుండా ప్రభుత్వం తమకు అప్పుజెప్పిన బాధ్యతలను ప్రతి జిపిఓ బాధ్యయుతంగా అందుబాటులో ఉంటు ప్రజలకు సేవలు అందిస్తామన్నారు.నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గానికి జిపిఓలు షాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పాట ఆవిష్కరణ

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండల కేంద్రనికి చెందిన కొత్తపల్లి సాగర్ పాట రచయిత,ఉప్లూర్ గ్రామానికి చెందిన సుంకరి విజయ్ నిర్మించిన పాటను ఈరోజు ఐకేపీ కార్యాలయంలో ఘనంగా పాట ,పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి, మండల విద్యాధికారి ఆంద్రయ్య,ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్ చేతుల మీదుగా పాటను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్సై అనిల్ రెడ్డి సర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ పండుగ,బతుకమ్మ పండుగ ప్రజల



జీవన విధానం లో భాగమైన మమైకమైన పండుగ ప్రకృతి ని ఆడపడుచులను ఆరాధించే పండుగ ,అలాంటి పండుగ పై పాటను రచించి నిర్మించిన రచయిత సింగర్ సాగర్ నిర్మాత విజయ్ కి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు,పాటలో సాహిత్యం, మేకింగ్ అద్భుతంగా ఉంది అని ఈ పాట ఖచ్చితంగా విజయవంతం అవుతుంది అని తెలిపారు..అందరూ కూడా nyni tune you tube ఛానెల్ ని సబ్స్క్రయిబ్ చేసుకొని పాటను కళాకారులను ప్రోత్సహించాలని కోరారు వీరు రానున్న రోజుల్లో ఇంకా మంచి సమాజానికి ఉపయోగపడే పాటలు తీసుకురావాలి అని కోరారు,,ఈ సందర్భంగా ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ను ఎత్తుకొని ఈ పాటకు నృత్యం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు, ఈ కార్యక్రమంలో meo ఆంద్రయ్య ,ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్ ,రచయిత సింగర్ సాగర్ ప్రొడ్యూసర్ సుంకరి విజయ్,,సీసీ రవి ,భాగ్య, మహిళలు పాల్గొన్నారు,

# మల్లికార్జున్ అప్పా మరణం పార్టీకి తీరని లోటు

**- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**

**సూర్య నిజాంసాగర్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ అప్ప మరణం పార్టీకి తీరని లోటని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు.జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిచ్కుంద మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లికార్జున్ అప్పా షెట్కార్ అకాల మరణం పట్ల ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు..నియోజకవర్గ పర్యట నలో ఉన్న ఎమ్మెల్యే ఈ విషాద వార్తను తెలుసు కుని వెంటనే మల్లికార్జున్ అప్పా నివాసానికి చేరుకున్నారు. మల్లికార్జున్ అప్పా భౌతికకాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లికార్జున్ అప్పా తో ఉన్న సాన్నిహిత్యం, ప్రజలకు, పార్టీకి వారు



అందించిన సేవలను నెమరువేసుకొని కన్నీటిపర్యం తమయ్యారు.. నియోజకవర్గ అభివృద్ధిలో, ప్రజా సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశారని,ప్రజలతో నేరుగా మమేకమై సేవలో నిమగ్నమైన నిజమైన ప్రజా నాయకుడు అన్నారు.నేను ఎమ్మెల్యేగా నిర్వహించిన అనేక కార్యక్రమాలలో ఆయన సహకారం,మార్గదర్శనం మరువలేనిదని ఆయన సేవలు ఎన్నటికీ మరువలేనివి అన్నారు.వారు లేని లోటు తీర్చలేనిది అన్నారు.ఈ దుఃఖ సమయంలో భగవంతుడు వారి కుటుంబానికి, బంధువులకు, సన్నిహితులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లికార్జున్ అప్ప పాడెను మోశారు. ఈ అంత్యక్రియలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, అడ్వకేట్ రాం రెడ్డి, లతోపాటు నియోజకవర్గం నుండే కాకుండా ఇతర నియోజకవర్గాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

**సూర్య కామారెడ్డి టౌన్**

జిల్లాలో ఏపొలం వద్దకు నేరుగా చేరి వారి సమస్యలు విని పరిష్కరించేందుకు “విద్యుత్ అధికారుల పోలం బాట” కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని కామారెడ్డి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శ్రవణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చర్యల ద్వారా విద్యుత్ సేవల్లో పారదర్శకత, నాణ్యత పెరుగుతోందని ఎన్. శ్రవణ్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు 1465 లూజ్ లైన్లు, 1494 వంగిన స్థంబాలు, 1781 మధ్య స్థంబాలను పునరుద్ధరించామని వివరించారు. 24 గంటలు అందుబాటులో ఉండే 1912 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా రైతులు ఏ విద్యుత్ సమస్యకైనా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఎస్టిమేట్ మెటీరియల్స్, స్కెచ్ వివరాలను సులభంగా అర్థమయ్యే రీతిలో తెలుగులో ఎస్ఎంఎస్ లింక్ ద్వారా రైతులకు అందిస్తున్నామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఓవర్‌లోడ్ సమస్యను ముందుగా గుర్తించి సామర్థ్యం పెంచుతున్నామని, వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను పారదర్శకంగా ఆన్‌లైన్‌లో మంజూరు చేస్తున్నామని వెల్లడించారు.పంపుసెట్లకు కెపాసిటర్లు అమర్చుకోవడం వలన మోటార్ల ఆయుష్షు పెరిగి లో వోల్టేజ్ సమస్య తగ్గుతుందని, ఆటో స్టార్టర్లను తొలగించి కెపాసిటర్లు పెట్టుకోవాలని సూచించారు. కాలిపోయే ట్రాన్స్ఫార్మర్ల రవాణా, మరమ్మతులను సంస్థ స్వయంగా వాహనాల ద్వారా నిర్వహిస్తోందని వివరించారు.రైతులకు అహర్నిశలు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం ఎన్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రములో ఘనంగా సద్దుల బతుకమ్మ ను నిర్వహించారు.డిజే పాటలతో బతుకమ్మ ఉత్సవాలు నిర్వచించారు.ఈ ఉత్సవాలలో మహిళలతో ఎమ్మెల్లే పోచారం పాల్గొని వారితో బతుకమ్మను అడారు.ఉదయం ఉదయం నుండి మహిళలు పెద్ద ఎత్తున పూలు సేకరించి ఆటపాటలతో బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. పోచారం మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని ఆయన అన్నారు ఆయన వెంట మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రఘు, విజయ్ ప్రకాష్, నాయకులు అవారి గంగారం, బసవరాజ్,రాములు, కొరిమేరఘు తదితరులు ఉన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ కొరకు ఆదర్శ డిగ్రీ కళాశాలను పరిశీలించినఆర్టీవో, తహసిల్దార్

**సూర్య ఎల్లారెడ్డి**



త్వరలో జరిగే స్థానిక ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులను భద్రపరుచుటకు కౌంటింగ్ హాల్ , స్ట్రాంగ్ రూముల కొరకు స్థానిక ఆదర్శ డిగ్రీ కళాశాలను ఎల్లారెడ్డి ఆర్టీవో పార్థసింహారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికలకు స్ట్రాంగ్ రూమ్ అవసరం ఉంటుందని అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్, శ్రీనివాస్, ఎంపీడీవో ప్రకాష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై అమాలీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**- ఏఐటీయూసీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో.... కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై హమాలి కార్మికులకు దసరా బోనస్ దసరా సందర్భంగా యూనిఫామ్ డ్రస్సులు కామారెడ్డి జిల్లా జెసి విక్టరీ మరియు కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై డిఎం శ్రీకాంత్ చేతుల మీదుగా సివిల్ సప్లై హమాలీలకు దసరా సందర్భంగా యూనిఫామ్ స్వీటు ఇతర సంబంధించిన జిల్లా సివిల్ సప్లై హమాలి కార్మికులకు కామారెడ్డి జిల్లా ఏడుగోదములకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ . ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ సివిల్ సప్లై అమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి కే బాజీ సివిల్ సప్లై అమాలి జిల్లా కోశాధికారి మైపాల్ ఎం శ్రీనివాస్ ఏ కృష్ణ కే సాయిలు కే రవి ఏ రమేష్ నర్సింలు బాబు సాయిలు హనుమాన్లు శివాజీ ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి కార్మిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం కామారెడ్డి జిల్లా జెసి సివిల్ సప్లై డిఎం శ్రీకాంత్ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు జరుపుకోవాలని ఐశ్వర్య ఆరోగ్యంతో అందరూ బాగుండాలని వారన్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు వారికి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వివేకానంద యువజన సమైక్య ఆధ్వర్యంలో మహా అన్నదానం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో స్వామి వివేకానంద యువజన సమైక్య ఆధ్వర్యంలో 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నవరాత్రులలో భాగంగా మంగళవారం రోజున మాహ అన్నదానము చేయడం జరిగింది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకోవడం జరిగింది. పూజారి ఆంధ్ర పంతులుగారు మరియు భక్తులు టూ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మకు సేవ చేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్,కోర్పోల్, గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించారు. గత పది రోజులుగా గ్రామాల్లో ఆడపడు చులు, అక్కచెల్లెళ్లు బతుకమ్మ సంబరాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకు న్నారు. మంగళవారం మహిళలు నూతన వస్త్రాలు ధరించి డీజే పాట లతో,బతుకమ్మ ఆటలతో బతుకమ్మ ఆడుతూ పోయిరా గౌరమ్మ అంటూ స్థానిక చెరువుల్లో సద్దుల బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్ర మంలో మహిళలు,గ్రామ పెద్దలు, యువకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య మాక్లూర్**

మండలంలోని కొత్తపల్లి శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం రహస్యంగా పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకొని వారి దగ్గరి నుండి 4620 రూపాయలు,5 సెల్ ఫోన్లు,4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అట్టి జూదరులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గేదెను ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం మాదాపూర్ శివారులో గేదెను ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన మద్దేపల్లి మోహన్ (44) వెల్మల్ గ్రామం నుండి నిజామాబాద్ చేపలు తీసుకొని రావడానికి వెళ్తుండగా మాదాపూర్ శివారులో గేదెను ఎక్సెల్ వాహనంపై వెళ్తున్న మోహన్ బలంగా ఢీకొట్టగా తలకు బలమైన గాయాలు కావడంతో మృతుడు అక్కడికక్కడే మరణించడం జరిగింది.పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని భార్య లక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఆలయ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని శ్రీ సిద్ధ రామే శ్వర ఆలయ అభివృద్ధిలో ఆలయ ఉద్యోగుల పాత్ర మరువలేనిదని, ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ చెప్పారు. మంగళవారం ఆలయ ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన టీ.వీ సత్యనారాయణ పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి పద్మ శ్రీధర్, అర్చకులు రాజేశ్వర్ శర్మ, సిద్దేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న మెగా హెల్త్ క్యాంప్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ కొనసాగుతుందని ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి తెలిపారు .మంగళవారం డాక్టర్ మనోజ్, ఎముకల వ్యాధి నిపుణులు,డాక్టర్ రమ్య,కంటి వ్యాధి నిపుణులు, డాక్టర్ అంకుర్ శుక్ల మానసిక వ్యాధి నిపుణులు,55 మందికి వారికున్న వ్యాధి సమస్యలను తెలుసుకొని పరీక్షలు చేసి చికిత్సలు నిర్వహించడం జరిగింద న్నారు.ఇట్టి అవకాశన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో డివిజినల్ సిహెచ్ఓ ఠాగూర్,సబ్ యూనిట్ అధికారి గోవిం దరెడ్డి,సిహెచ్ఓ రమేష్,పర్యవేక్షులు ఫరీదా, యాదగిరి,డిఇఓ గీత,ల్యాబ్ టెక్నిషన్ సుభాష్, భాగ్య,రాజమణి, పాలవ్వ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించేందుకే పొలం బాట

- ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని అందులో భాగంగా రైతులకు మరింత ఉత్తమ సేవలు అందించడానికి రైతుల సమస్యలను విని వారి సమస్యలను నేరుగా పరిష్కరించడానికి రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యల పరిష్కార మార్గమే "విద్యుత్ అధికారుల పొలం బాట ". కార్యక్రమమని ఈ కార్యక్రమంలో ప్రమాద భరితంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్థంబాలు , మధ్య స్థంబాలు పునరుద్దరిస్తున్నామని నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్. కామారెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్. శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు . ఇప్పటివరకు లూజ్ లైన్లు 1465, వంగిన స్థంబాలు 1494, మధ్య స్థంబాలు 1781 వేయడం జరిగిందని పేర్కొన్నారు.24 గంటలు అందుబాటులో ఉండే విధంగా 1912 టోల్ ఫ్రీ నెంబర్ తీసుకువచ్చామని, ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 లో సంప్రదించి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు రైతులకు సులభంగా అర్ధమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్ కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్ (నక్ష) అన్ని తెలుగులో అందిస్తున్నాము. ఈ వివరాలు, రైతులకు వచ్చే ఎస్ఎంఎస్ (sms) లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. ఇలా ఇవ్వడం వలన రైతులకు అందించే మెటీరియల్ లిస్ట్ పై వారికి పూర్తి స్పష్టత కలిగి ఉంటుందని అన్నారు. రైతులకు ట్రాన్స్ఫార్మర్ల ఓవర్ లోడ్ సమస్యను తీర్చడానికి ఎక్కడైతే ఓవర్ లోడ్ అవుతున్న ట్రాన్స్ఫార్మర్లను ముందే గుర్తించి వాటి సామర్థ్యాన్ని పెంచి, ఓవర్ లోడ్ సమస్యను తీర్చుతున్నామన్నారు యుద్దప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని, వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ ద్వారా చేపట్టడం జరిగిందని , డిపార్ట్మెంట్ పరంగా దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉన్నది తెలుసుకునే వెసులుబాటు ఎవరి దగ్గర పెండింగ్ ఉన్నది దానికి గల కారణాలను అధికారులు సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ ( ఆన్ లైన్ )లో చూసుకునే వెసులు బాటు కల్పించామన్నారు . తద్వారా మంజూరు లో ఆలస్యం లేకుండా వేగంగా పారదర్శకంగా మంజూరు చేస్తున్నామన్నారు . వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని , లో వోల్టేజ్ సమస్య ఉండదని అన్నారు. కెపాసిటర్లు అమర్చడం వలన రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. మోటార్లకు పెట్టుకున్న ఆటో స్టాటర్లను తొలగించండి. కెపాసిటర్లు పెట్టుకోండి. మోటార్ల జీవిత కాలాన్ని పెంచుకోండి అని తెలియజేస్తున్నామన్నారు . ఎక్కడైతే ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతాయో వాటిని సంస్థ వాహనాల ద్వారా తీసుకొని వెళ్లి మరల రిపేర్ చేసి ట్రాన్స్ఫార్మర్లను తీసుకువెళ్లి పెట్టడం పూర్తిగా ఎన్పీడీసీఎల్ బాధ్యత తీసుకుందని , తమ సొంత వాహనాల ద్వారా తరలింపు ప్రక్రియ చేపడుతున్నామని వివరించారు .ఆహర్నిశలు రైతులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని , ఎక్కడ ఇబ్బందులు లేకుండా నిబద్దత్తో పనిచేస్తున్నామని ఎస్ ఈ శ్రవణ్ కుమార్ అన్నారు.



# రాజంపేట ప్రత్యేకత – జెండా ప్రాముఖ్యతలో స్థానిక చరిత్ర

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రం కామారెడ్డి జిల్లాలో ఒక ప్రముఖ స్థలం. ఈ ప్రాంతం చరిత్రాత్మకంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఇక్కడి ప్రజలు దేశభక్తిని గుండెల్లో దాచుకున్నవారు. కచేరి వద్ద ఎగిరే జెండా కేవలం ఒక వస్త్రం కాదుబీ అది ఈ ప్రాంత ప్రజల గౌరవం, పోరాట చరిత్ర, సామాజిక ఐక్యతకు ప్రతీక.

**చరిత్రలో రాజంపేట స్థానం**

రాజంపేట గ్రామం ప్రాచీన కాలం నుంచి పాపన్నపేట సమస్థానానికి చెందిన ఒక ముఖ్య కేంద్రం. స్థానిక పాలకులు ఇక్కడ రక్షణ కోటలు, గుడులు, సాంస్కృతిక వేదికలు నిర్మించారు. ఆ కాలంలో జెండాలు రాజ్యాల గుర్తులుగా, సైన్యాల ఉత్సాహానికి చిహ్నాలుగా ఉపయోగించేవారు. ఈ పూర్వపు సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది. కచేరి వద్ద ఎగిరే జెండా ఈ చారిత్రక వారసత్వానికి ఒక ఆధునిక ప్రతిరూపం.

**స్వాతంత్ర్యోద్యమంలో రాజంపేట పాత్ర**

రాజంపేట ప్రాంతంలోని ప్రజలు స్వాతంత్ర్యోద్యమంలో కూడా చురుకైన పాత్ర పోషించారు. గాంధీ, బోస్, భగత్‌సింగ్ సిద్ధాంతాలు ఈ ప్రాంత యువతను ప్రభావితం చేశాయి. చాలా మంది స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఆ పోరాటకాలంలో జెండా అనేది ఒక స్ఫూర్తి చిహ్నంగా నిలిచింది. కచేరి వద్ద దసరా రోజు ఎగిరే జాతీయ పతాకం ఆ పోరాటానికి ఒక జీవంతమైన జ్ఞాపకం.



**సామాజిక ఏకతా ప్రతీక**

రాజంపేట మండలం బహుళ వర్గాలు, కులాలు, మతాలు కలిసి జీవించే ప్రాంతం. ఇక్కడ హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కలిసి పండుగలు జరుపుకోవడం ఒక సంప్రదాయం. ఈ సందర్భాల్లో కచేరి వద్ద ఎగిరే జెండా అందరినీ ఒకే తాటిపైకి తెస్తుంది. అది "మనం అందరం ఒకే భారతీయులు" అనే బలమైన సందేశాన్ని ఇస్తుంది.

**ఉత్సవాల్లో జెండా ప్రాముఖ్యత**

రాజంపేటలో జరిగే బతుకమ్మ, దసరా, దీపావళి, ఉగాది, రమజాన్, క్రిస్మస్ వంటి పండుగల సమయంలో కచేరి చుట్టూ వాతావరణం పండగ మూడ్‌లోకి వెళ్తుంది. జాతీయ పతాకం ఎగిరే క్రమంలో పల్లె సంస్కృతి, ఆధునికత కలిసిపోతాయి. ముఖ్యంగా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున ఇక్కడ జరిగే జెండా ఆవిష్కరణలో గ్రామ పెద్దలు, విద్యార్థులు, అధికారులు అందరూ కలిసి పాల్గొంటారు. ఇది రాజంపేట ప్రత్యేకతగా నిలుస్తుంది.

**యువతలో దేశభక్తి స్ఫూర్తి**

రాజంపేట విద్యార్థులు, యువకులు జెండా ఎగురవేతను కేవలం కార్యక్రమంగా కాకుండా ఒక ప్రేరణగా చూస్తారు. పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులను కచేరి వద్ద జరిగే జాతీయోత్సవాలకు తీసుకువెళ్తాయి. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలు పాడడం, వ్యాసరచన పోటీలు, కవితా వాచనాలు నిర్వహించడం సాంప్రదాయం. జెండా ఎగురుతుంటే విద్యార్థుల హృదయాల్లో దేశసేవ తపన మరింత పెరుగుతుంది.

**స్థానిక పరిపాలనలో జెండా స్థానం**

రాజంపేట మండల కార్యాలయం, కచేరి, పాఠశాలలు, గ్రామ పంచాయతీ భవనాల్లో జెండా ఎగురవేయడం ఒక నియమం. ఇది స్థానిక పరిపాలనలో జెండా ప్రాముఖ్యతను సూచిస్తుంది. అధికారులు ప్రజా సేవల కోసం చేసే ప్రతిజ్ఞకు ఇది సాక్షిగా నిలుస్తుంది.

**జెండా ద్వారా సందేశం**

రాజంపేట ప్రజలు జెండాను చూసి దేశంలో మన స్థానం, మన కర్తవ్యాన్ని గుర్తు చేసుకుంటారు. "జాతి కోసం ఏకతా – సమాజం కోసం ఐక్యత" అనే బలమైన సందేశాన్ని ఈ జెండా ప్రతి ఒక్కరికి అందిస్తుంది. కచేరి వద్ద ఎగిరే జెండా వల్ల ప్రతి రోజు ప్రజలు ఒక కొత్త ఉత్సాహంతో పనులు ప్రారంభిస్తారు..

## ఎంబీబీఎస్ సీటు సాధించిన యువతిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య,నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బెస్త సంగయ్య నవనీత కుమార్తె కావేరి వరంగల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో మంగళవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, విద్యార్థిని కావేరికి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడు తూ.. మధ్య తరగతి కుటుంబానికి చెందిన కావేరి అత్యుత్తమ వైద్య విద్య సీటును పట్టుదలతో చదివి సీటు సంపాదించడం గ్రామానికి ఎంతో గర్వకార ణమన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే

- జాజాల సురేందర్

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి మండపంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 9వ రోజు దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్,దర్శించుకున్నారు,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు చేసే పూజలు ఫలించి భక్తులు కోరిన కోరికలు నెరవేరాలని అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది

**సూర్య- ఐక్యనూర్**

మండల కేంద్రంలోని శ్రీ సిద్ధ రామే శ్వర ఆలయ అభివృద్ధిలో ఆలయ ఉద్యోగుల పాత్ర మరువలేనిదని, ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ చెప్పారు. మంగళవారం ఆలయ ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన టీ.వీ సత్యనారాయణ పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహాధికారి పద్మ శ్రీధర్, అర్చకులు రాజేశ్వర్ శర్మ, సిద్దేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న మెగా హెల్త్ క్యాంప్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ కొనసాగుతుందని ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి తెలిపారు .మంగళవారం డాక్టర్ మనోజ్, ఎముకల వ్యాధి నిపుణులు,డాక్టర్ రమ్య,కంటి వ్యాధి నిపుణులు, డాక్టర్ అంకుర్ శుక్ల మానసిక వ్యాధి నిపుణులు,55 మందికి వారికున్న వ్యాధి సమస్యలను తెలుసుకొని పరీక్షలు చేసి చికిత్సలు నిర్వహించడం జరిగింద న్నారు.ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ సిహెచ్ఓ తాగూర్,సబ్ యూనిట్ అధికారి గోవిం దరెడ్డి,సిహెచ్ఓ రమేష్,పర్యవేక్షులు ఫరీదా, యాదగిరి,డిఇఓ గీత,ల్యాబ్ టెక్నీషన్ సుభాష్, భాగ్య,రాజమణి,పాలవ్వ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ చేయాలని తీర్మానం

**సూర్య- ఐక్యనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు రెండు లక్షలు రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి సింగిల్ విండో సొసైటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంగళవారం సింగిల్ విండో సొసైటీ మహాజనసభను గ్రామంలోని రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని, యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీర్మానం చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి,మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ సీఈఓ చల్లశంకర్ రైతులు పాల్గొన్నారు

## ఆరోగ్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- ఐక్యనూర్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి హేమిమా చెప్పారు. మంగళవారం మండలంలోని రామేశ్వర్ పల్లి, ఇసన్నపల్లి, కాచాపూర్ తదితర గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఎం.ఎల్.హెచ్.పీలు పూజ, అమిత, ప్రశాంత్, ఏఎన్ఎంలు శ్యామల,మాధవి,యశోద ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## కొత్త పథకం తో బిఎస్ఎన్ఎల్ సేవలు ప్రారంభం

**సూర్య వెల్పూర్**

కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే బిఎస్ఎన్ఎల్ కనెక్టివిటీ సేవల కొత్త పథకంతో ముందుకు వచ్చాయి. అందులో భాగంగా బిఎస్ఎన్ఎల్ సమృద్ధి గ్రామ పంచాయతీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి సంబంధిత అధికారులను ఆయా గ్రామాల్లోకి పంపించి బిఎస్ఎన్ఎల్ కనెక్టివిటీ సేవలనువినియోగించుకోవాల్సిందిగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్ర మాన్ని చేస్తున్నారు. ఇందులో భాగంగా వేల్పూర్ గ్రామపంచాయతీని సమృద్ధి గ్రామపంచాయతీగాఎంపిక చేసి మంగళవారం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.దీనికి ప్రత్యేక అధికారిగా నియమింపబడ్డ మృదుపాని వేల్పూర్ గ్రామపంచాయతీలో మాట్లాడుతూ సర్పంచ్ సభ్యుడి గా,సెక్రటరీ ,మహిళా సంఘాల నుండి, బిఎస్ఎన్ఎల్ నుండి ఒక అధికా రిని ఇతర ప్రభుత్వ ఆఫీసుల నుండి ఒక్కొక్కరిని ఈ స్కీం లో సభ్యులుగా చేర్చి ప్రభుత్వ ఆఫీసుల్లో ఇంటర్నెట్ కనెక్ట్ సేవలను వినియోగించుకోవడం కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. అయితే బిఎస్ఎన్ ఎల్ సేవల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగవని కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సేవలను ప్రవేశపెట్టిందని దీన్ని సద్వినియోగం చేసుకున్నట్లయితే ప్రైవేట్ వ్యక్తులకు కూడా ఇలాంటి సేవలు అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు .